**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.12.08.2018.**

# <u>రెండు స్నాచింగ్ నేరాలకు పాల్పడిన నలుగురు నిందితులు అరెస్ట్</u>

***నిందితుల వద్ద నుండి చోరీ సొత్తు రూ.25 వేలు విలువైన బంగారం, వెండి, నగదు మరియు రెండు సెల్‌ఫోన్‌లు స్వాధీనం***

నగర పోలీస్ కమీషనర్ శ్రీ సి.హెచ్.ద్వారకా తిరుమలరావు ఐపిఎస్ గారి ఆదేశాలపై విజయవాడ నగరంలో జరుగుతున్న దొంగతనాలు నియంత్రణ నిమిత్తం క్రైమ్ డి.సి.పి శ్రీమతి రాజకుమారి ఐపిఎస్ గారి పర్యవేక్షణలో సిసిఎస్ పోలీసులు నేరస్థుల కథలికలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసి, పోలీసు గస్తీని ముమ్మరం చేయడంతో పాటు అంతర్ జిల్లా, అంతర్ రాష్ట్ర నేరస్థులు, జైలు నుండి విడుదలైన నేరస్తులు, అనుమానాస్పద వ్యక్తులు కదలికపై నిఘా ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ నేపథ్యంలో ది.11.08.2018న సిసిఎస్ పోలీసులకు అందిన పక్కా సమాచారం మేరకు విజయవాడ, వన్‌టౌన్, శివాలయం వీధిలో అనుమానాస్పదంగా తచ్చాడుతున్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారించడం జరిగింది. విచారణలో నిందితులు, ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్ పరిధిలోని కొండపల్లి సమీపంలో మనుషులను బెదిరించి నగదు, బంగారం, వెండి మరియు సెల్‌ఫోన్‌లను దొంగిలించినట్లు వెల్లడి కావడంతో నలుగురు నిందితులను అరెస్టు చేసి వారి వద్ద నుంది **<u>సుమారు రూ.25 వేలు విలువైన బంగారం, వెండి, నగదు మరియు రెండు సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకోవడం జరిగింది.</u>**

విచారణలో..కృష్ణా జిల్లా, జి-కొండూరుకు చెందిన (23, 23, 30, 21) సంవత్సరాలు వయస్సు గల నలుగురు స్నేహితులు వీరు మట్టి పని చేస్తుండగా, వీరికి ఉన్నటు వంటి వ్యసనాలకు వారు సంపాదించిన సంపాదన వారి వ్యసనాలకు సరిపోక ఏదైన దొంగతనం చేసి తేలికగా డబ్బులు సంపాదించ వచ్చునని ఈ క్రమంలో వీరు నలుగురు కలసి ది.02.08.2018వ తేది మధ్యహ్నం సుమరు 1 గంట సమయంలో ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్ పరిధిలోని కొండపల్లి ఖిల్లా మెట్లపైన ఒక ఆడమనిషి మరియు ఒక మగమనిషిని నడుచుకుంటు వెళ్ళుతుండగా వారిని గమనించి వారిని బెదిరించి నగదు మరియు రెండు సెల్‌ఫోన్‌లు లాక్కుని అక్కడ నుండి పారిపోవడం జరిగింది.

పై నేరునికి ముందు ది.04.07.2018వ తేది సాయంత్రం 4 గంటల సమయంలో ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్ పరిధిలోని కొండపల్లి ఖిల్లా రోడ్డులో ఒక ఆడమనిషి, ఒక మగమనిషి యాక్టివా బండి నేర్పుతుండగా అది గమనించి వారిని బెదిరించి బంగారం, వెండి, సెల్‌ఫోన్ మరియు నగదును లాక్కున్ని అక్కడ నుండి పారిపోవడం జరిగింది.

ఈ క్రమంలో బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్‌లో కేసులు నమోదు చేసి దర్యాప్తు నిమిత్తం సి.సి.ఎస్ పోలీసు వారికి పంపగా సి.సి.ఎస్ పోలీసులు అనుమానితులు కదలికలపై నిఘా ఏర్పాటు చేసి సిసిఎస్ పోలీసు వారికి అందిన సమాచారం మేరకు ది.11.08.18న విజయవాడ, వన్‌టౌన్, శివాలయం వీధిలో అనుమానాస్పదంగా సంచరిస్తున్న పై నలుగురు నిందితులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి **<u>సుమారు రూ.25 వేలు విలువైన బంగారం, వెండి, నగదు మరియు రెండు సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకోవడం జరిగింది.</u>**

--xx--